RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 238 పేజీలు - 08 సోమవారం 21 జులై 2025

## దేశం విషయంలో రాజకీయ వైరాలు అడ్డుకారాదు: శశిథరూర్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ: జులై 20:** పార్టీ ప్రయోజనాల కన్నా దేశం ముఖ్యమనేది తన వ్యక్తిగత అభిప్రాయమని, కొన్ని సార్లు దీన్ని నమ్మకద్రోహంగా భావిస్తుంటారని, అదే పెద్ద సమస్య అని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఏ ప్రజాస్వామ్యంలోనైనా రాజకీయాలు అంటే పోటీ కావడం దురదృష్టకరమని, కొన్ని సందర్భాల్లో క్రాస్-పార్టీ సహకారాన్ని అవిధేయతగా చూస్తుంటారని అన్నారు కాంగ్రెస్ నాయకత్వంతో ఇటీవల కాలంలో సంబంధాలపై కొచ్చిలో ఓ హైస్కూలు విద్యార్థి అడిగిన ప్రశ్నకు శశిథరూర్ సమాధానమిస్తూ, రాజకీయాలు అంటేనే పోటీ అని, తనలాంటి వాళ్లు తమ పార్టీలను గౌరవిస్తారని, అయితే జాతీయ భద్రత విషయానికి వచ్చేసరికి మనం ఇతర పార్టీలతో కలిసి పనిచేయాల్సిన అవసరం వస్తుందని, అలాంటి సందర్భాల్లో ఒక్కోసారి పార్టీలు దానిని అవిధేయతగా భావిస్తుంటాయని, అదే పెద్ద సమస్య అని నవ్వుతూ సమాధానమిచ్చారు. మన సాయుధ దళాలకు, మన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం సరైనదేనని తాను నమ్మడం వల్ల అనేక మంది తనను విమర్శించారని, అయితే తన వైఖరి సరైనదేనని తాను నమ్మి నిలబడ్డానని చెప్పారు.





హైదరాబాద్‌లో బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలతో నైవేద్యాలు సమర్పించారు. తొట్టెలు, ఫలహార బండ్లు ఊరేగింపు వేడుకలు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో వేడుకలు సందడిగా సాగాయి.

## నేడు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం..



●నేడు ఆల్‌పార్టీ మీటింగ్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ: జులై 20:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు సమావేశాలు జరగనున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారిగా ఉభయ సభలు సమావేశమవుతున్నాయి. 21 రోజులపాటు జరుగనున్న ఈ సమావేశాలు వాడీవేడిగా కొనసాగే అవకాశాలున్నాయి. ఈ సందర్భంగా ఏడు పెండింగ్ బిల్లులతోపాటు 8 కొత్త బిల్లులను ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం మిగతా2లో...



2లో

## షాద్‌నగర్‌లో వికసించిన బ్రహ్మకమలం



## హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం..

**తొలి అక్షరం/హైదరాబాద్:జులై 20:** భాగ్య నగరంలో పలు చోట్ల భారీ వర్షం కురుస్తోంది. ముఖ్యంగా గ్రేటర్‌లో మరోసారి కుండపోతగా వర్షం పడుతోంది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మిగతా2లో...

## రాహుల్ సిప్లిగంజ్‌కు భారీ నజరానా

- ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్:జులై 20:** ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు ఇచ్చిన హామీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని రేవంత్ ప్రభుత్వం ప్రకటించింది. పాతబస్తీ కుర్రోడిగా మొదలైన రాహుల్ ప్రస్థానం ఆర్.ఆర్.ఆర్ సినిమాలో నాటు నాటు పాట ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అస్కార్ దాకా వెళ్లింది. సొంత కృషితో ఎదిగిన అతడు తెలంగాణ యువతకు మిగతా2లో...



## గోదావరిలో పులస

- అకాశాన్ని అంటుతున్న ధర

**తొలి అక్షరం/యానాం, జులై 20:** యానాం- గోదావరి నదికి వరదలు వస్తుండడంతో యానాంలో పులసల సందడి కొనసాగుతోంది. ప్రస్తుతం వేలంలో పులస మిగతా2లో...

# హిందీని రుద్దితే చూస్తూ ఊరుకోం

- పునర్విభజనతో దక్షిణాదికి అన్యాయం..
- తెలంగాణలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం
- జాతీయ భాష అవసరం లేదు: కేటీఆర్ హెచ్చరిక
- అలా చేస్తూ తక్కువ మాట్లాడే భాషలు కాలక్రమంలో కనుమరుగవుతాయి..




**తొలి అక్షరం/న్యూఢిల్లీ:జులై 20:**కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ఉత్తర భారతదేశ ఎంపీల సంఖ్య కీలక పాత్ర పోషిస్తున్నందున, అది దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను, ఆకాంక్షలను విస్మరించే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జైపూర్‌లో జరిగిన 'టాక్ జర్నలిజం' 9వ ఎడిషన్ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్, ఉత్తరప్రదేశ్ వంటి ఒక్క రాష్ట్రం కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదని మిగతా2లో...

## మరోసారి విదేశీ పర్యటనకు నరేంద్ర మోదీ..

- బ్రిటన్, మాల్దీవుల్లో ప్రధాని టూర్



2లో



## సాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు

- 242.72 టీఎంసీలకు చేరిన నిల్వలు
- మూడు, నాలుగు రోజుల్లో గేట్లుఎత్తే అవకాశం
- శ్రీశైలంకు మళ్లీ పెరిగిన వరద ఉధృతి
- ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌ల నుంచి లక్ష క్యూసెక్కులు దిగువకు విడుదల

**తొలి అక్షరం/ఉరవకొండ జులై 20:** నాగార్జునసాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు నాగార్జునసాగర్‌లోకి 67,800 క్యూసెక్కులు చేరడంతో నీటి నిల్వ 564.4 అడుగుల్లో మిగతా2లో...

## వైసిపి ఎంపీ మిథున్ రెడ్డికి రిమాండ్

- రాజమండ్రి జైలుకు తరలింపు



**తొలి అక్షరం/విజయవాడ జులై 20:**ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ4గా ఉన్న వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఆగస్టు 1 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల నేపథ్యంలో మిథున్‌రెడ్డిని పోలీసులు రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. మిథున్‌రెడ్డిని శనివారం అరెస్టు చేసిన సిట్ అధికారులు.. ఇవాళ విజయవాడ కోర్టు ఎదుట హాజరుపరిచిన సంగతి తెలిసిందే. అంతకు ముందు సిట్ కార్యాలయం నుంచి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. బీపీ, షుగర్, ఈసీజీ వంటి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు.. ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని నిర్ధరించడంతో అధికారులు ఆయన్ను ఏసీబీ కోర్టు జడ్జి ఎదుట హాజరు మిగతా2లో...

## సింహవాహిని అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

●ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్:జులై 20:** బోనాలు తెలంగాణ సంస్కృతిలో అనాదిగా కొనసాగుతూ వస్తున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యా ఖ్యానించారు. గోల్కొండలో మొదలైన ఉత్సవాలు, సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల వరకు జరుగుతున్నాయని చెప్పుకొ చ్చారు. ఇవాళ(ఆదివారం) లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారిని మల్లు భట్టి విక్రమార్క దర్శించుకున్నారు. అమ్మవారికి మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మల్లు భట్టి విక్రమార్కని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. బోనాలు ప్రశాంతంగా అత్యంత భక్తి భావంతో కొనసాగుతున్నాయని తెలిపారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి రాష్ట్ర ప్రజలను చల్లగా చూడమని వేడుకున్నానని అన్నారు. దాదాపు రూ.1290

మిగతా2లో...

# షాద్‌నగర్‌లో వికసించిన బ్రహ్మకమలం



**తొలి అక్షరం/షాద్‌నగర్ జులై 20:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో బ్రహ్మకమలం వికసించింది. సిమ్లానగర్ కాలనీకి చెందిన కొనియాల అరుణ భాస్కర్ ఇంటి ఆవరణలో శనివారం రాత్రి ఈ బ్రహ్మకమలం పూసింది. ఈ సందర్భంగా దానికి ప్రత్యేక పూజలు చేశారు.బ్రహ్మకమలం హిమాలయ పర్వతాలు, శీతల ప్రదేశాల్లో సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే వికసిస్తుంది. అలాంటి బ్రహ్మకమలం తమ ఇంటి ఆవరణలో వికసించడం పట్ల కొనియాల అరుణ భాస్కర్ కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బ్రహ్మకమలం వికసించడంతో సుగంధపు వాసన వెదజల్లిందని, వికసించిన బ్రహ్మకమలాన్ని స్థానికులు చూడటానికి ఆసక్తి చూపారు. అదే విధంగా పట్టణంలోని పలువురి ఇంట్లో బ్రహ్మకమలాలు విరబూశాయి.

# గోదావరిలో పులస

(మొదటి పేజీ తరువాయి)

చేపలు భారీ ధర పలుకుతున్నాయి. ఈరోజు కిలో పులస చేప వేలంలో 22 వేల భారీ ధర పలికింది. ఈ సీజన్‌లో ఇదే అత్యధిక ధర కావడం విశేషం. ఈ చేపను ఓ మత్స్యకార మహిళ కొనుగోలు చేశారు. ఆ పులసను ఆమె మరింత లాభంకు అమ్ముకోనుంది. ఈ సీజన్‌లో పులస చేపల కోసం చాలా మంది ఆసక్తి కనబర్చడం కారణంగానే భారీ ధర పలుకుతున్నాయట.ఈ సీజన్‌లో తొలి పులస చేప యానాం ఫిష్ మార్కెట్‌లో రూ.4000 ధర పలికింది. పులస ప్రియులు వేలంలో పోటీ పడడంతో మరో చేప రూ.15000 పలికింది. గత వారంలో దొరికిన రెండు పులస చేపలు రూ.13 వేలు, రూ.18 వేలుగా అమ్ముడయ్యాయి. తాజాగా ఏకంగా రూ.22 వేల ధర పలికింది. యానాంలో పులసల సందడి మరికొన్ని రోజుల పాటు కొనసాగనుంది. ఈ నేపథ్యంలో రికార్డు ధర పలుకుతుందేమో చూడాలి.గోదావరి నదికి వరదలు వచ్చే సమయంలో పులస సీజన్ ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది గోదావరికి వరద నీటి తాకిడి పెరగడంతో పులస చేపల సీజన్ మొదలైంది. నదికి ఎర్ర నీరు ఉధృతంగా రావడంతో పులసలు ఎదురీదుతూ వస్తున్నాయి. ఈ క్రమంలోనే యానాంలో మత్స్యకారుల పంట పండుతోంది. నదీ ప్రవాహానికి అతి వేగంగా ఎదురీదడం పులస ప్రత్యేకత. అంతేకాదు.. ఎంతో రుచికరంగా కూడా ఉంటుంది. అందుకే పులస కోసం వేలంలో ఎంత ధర పెట్టడానికైనా జనాలు వెనుకాడరు. 'పుస్తెలు అమ్మైనా సరే.. పులస తినాలి' అనే నానుడి ఉన్న విషయం తెలిసిందే.

# హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం..

(మొదటి పేజీ తరువాయి)

మల్కాజ్‌గిరి, మౌలాలి,బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్‌బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హాఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన దంచికొడుతోంది. **GHMC అలర్ట్..**తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసే అవకాశముందని GHMC పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురాకూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040-29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది.

# నేడు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం..

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధమైంది. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, జియోహెరిటేజ్ సైట్స్, జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు, మైన్స్ అండ్ మినరల్స్ (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ (సవరణ) బిల్లు, మణిపూర్ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లు వంటివి ఇందులో ఉన్నాయి. వీటితో పాటు ఇన్‌కం ట్యాక్స్-2025 బిల్లును కూడా కేంద్రం ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు సిటింగ్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మను అభిశంసించే తీర్మానం కూడా ఈ సమావేశాలలోనే పార్లమెంటు ముందుకు రానుంది.కాగా, ఆపరేషన్ సింధూర్ తర్వాత ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని పట్టుబట్టిన ఇండియా కూటమికి.. భారత్, పాక్ యుద్ధంలో 5 యుద్ధ విమానాలు నేలకూలాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయుధంగా మారనున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరణ అంశాలపై ప్రతిపక్షాలు చర్చలకు పట్టుబట్టే అవకాశాలున్నాయి.**నేడు అఖిలపక్ష సమావేశం..** 18వ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నేడు అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. పార్లమెంటు భవన సముదాయంలోని ప్రధాన హాల్‌లో పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో కేంద్ర మంత్రులతో పాటు, ప్రతిపక్షాలకు చెందిన పార్లమెంటరీ పార్టీ నేతలు హాజరుకానున్నారు. సభ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు.

# రాహుల్ సిప్లిగంజ్‌కు భారీ నజరానా

(మొదటి పేజీ తరువాయి)

మార్గదర్శకుడని ముఖ్యమంత్రి ప్రశంసించారు.గత ఎన్నికలకు ముందు జరిగిన ఓ కార్యక్రమంలో కూడా అప్పటి టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోటి రూపాయల నగదు పురస్కారం ఇస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా ప్రత్యేకంగా రాహుల్ సిప్లిగంజ్‌ను ప్రస్తావిస్తూ త్వరలోనే ప్రభుత్వ ప్రకటన ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ మేరకు ఇవాళ(ఆదివారం, జులై20) పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్‌కు భారీ నజరానాను సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వానికి రాహుల్ సిప్లిగంజ్ ధన్యవాదాలు తెలిపారు.

# సింహవాహిని అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కోట్లతో దేవాదాయ శాఖకు నిధులు విడుదల చేశామని వెల్లడించారు. రూ.20 కోట్ల నిధులు హైదరాబాద్‌లో బోనాల కోసం విడుదల చేశామని ప్రకటించారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మహంకాళి అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. **అమ్మవారి దర్శించుకున్న ప్రముఖులు** సింహవాహిని మహంకాళి అమ్మవారి దర్శనం కోసం పలువురు ప్రముఖులు క్యూ కడుతున్నారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ కవిత, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన దర్శించుకున్నారు.

# హిందీని రుద్దితే చూస్తూ ఊరుకోం

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. **పునర్విభజన.. కేంద్రంపై అసంతృప్తి..** జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు అద్భుతమైన పనితీరును కనబరిచాయని, అయితే దీని ఫలితంగా నియోజకవర్గాల పునర్విభజనలో వాటికి తీవ్ర నష్టం జరుగుతుందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గించడం అన్యాయం అని ఆయన అన్నారు.1948లో 26 శాతంగా ఉన్న దక్షిణ భారతదేశ జనాభా ప్రస్తుతం 19 శాతానికి తగ్గిందని, కేరళలో 1950 నుండి ఇప్పటివరకు జనాభా కేవలం 69 శాతం మాత్రమే పెరిగిందని తెలిపారు. దీనికి భిన్నంగా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ సరిగా అమలు కాలేదని... 1950 నుండి ఇప్పటివరకు 239 శాతం జనాభా పెరిగిందన్నారు. దీనివల్ల పార్లమెంటులో ఉత్తరాది ప్రాతినిధ్యం పెరిగి, దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమాఖ్య వ్యవస్థకు ఇది మంచిది కాదని, మందబలంతో అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం దక్షిణాది ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తుందని కేటీఆర్ హెచ్చరించారు. "ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణ, ఏపీలో ఎమ్మెల్యే స్థానాలు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు చేయలేదు. కానీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం జమ్మూకాశ్మీర్ , అస్సాంలో అసెంబ్లీ సీట్లను పెంచారు. పార్లమెంటు సాక్షిగా చట్టం చేసిన చోట సీట్లు పెంచకుండా, ఇతర రాష్ట్రాల్లో పెంచడం దేనికి నిదర్శనం?" అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనలో అన్యాయంపై కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ కూడా ఒకే అభిప్రాయంతో ఉందని, ఇటీవల చెన్నైలో జరిగిన సమావేశంలో ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశామని ఆయన స్పష్టం చేశారు. జనాభా ఆధారంగా సీట్లు తగ్గిస్తే దక్షిణాదికి నష్టం జరుగుతుందని, అందుకే ఎంపీ సీట్లు అలాగే ఉంచి ఎమ్మెల్యే సీట్లు పెంచాలని సూచించారు. **హిందీని రుద్దే ప్రయత్నాలను ఖండించిన కేటీఆర్..** కేంద్ర ప్రభుత్వం జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నాలను కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించారు. దేశానికి ఒక జాతీయ భాష ఉండాల్సిన అవసరం లేదని ఆయన తేల్చి చెప్పారు. "మంద బలం, అధికారం ఉందని జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదు" అని ఆయన హెచ్చరించారు. భారతదేశం విభిన్న సంస్కృతులు, భాషలకు నిలయమని, ప్రతి 250 కిలోమీటర్లకు భాష, సంస్కృతి, ఆహారం, వేషభాషలు మారతాయని ఆయన గుర్తు చేశారు. ఒక జాతీయ భాషను బలవంతంగా రుద్దితే తక్కువ ప్రజలు మాట్లాడే భాషలు కాలక్రమంలో కనుమరుగు అవుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా ఇంగ్లీష్ కున్న ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, హిందీ నేర్చుకొని అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాలకు వెళ్తే ప్రయోజనం ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఏకాభిప్రాయంతో ఉన్నాయని కూడా కేటీఆర్ స్పష్టం చేశారు. **ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియపై ఆందోళనలు..** దేశంలో ప్రజాస్వామ్యం ఉందని, తమకు ఇష్టం వచ్చినట్లు చేస్తానని బీజేపీ అనుకుంటే దాని పరిణామాలకు ఆ పార్టీనే బాధ్యత వహించాల్సి ఉంటుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అర్హత కలిగిన ఏ ఒక్క వ్యక్తి కూడా ఓటు హక్కును కోల్పోకూడదని ఆయన స్పష్టం చేశారు. బీహార్‌లో జరుగుతున్న ఎన్నికల ఓటర్ల సవరణపై తీవ్ర విమర్శలు వస్తున్నాయని, ఐదు లక్షల మంది ఓట్లు గల్లంతు అయ్యాయని ఆరోపణలు వస్తున్నాయని కేటీఆర్ అన్నారు. ఇది ఆందోళన కలిగించే విషయమని, ఈ పరిణామాలపై ఎన్నికల కమిషన్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. "ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన తెలపనంత మాత్రాన అంతా బాగుందని కాదు. ఓటర్లు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారు. నగరాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండటం ఇందుకు ఒక కారణం" అని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల తర్వాత ఫలితాల మీద మాట్లాడటం కంటే ఎన్నికలకు ముందే వాటిపై దృష్టి పెట్టాలని, ఒక్క వ్యక్తి ఓటు కోల్పోయినా దానిమీద చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గత ఎన్నికల్లో కేవలం 12,500 ఓట్ల తేడాతోనే బీహార్‌లో ఆర్జేడీ అధికారాన్ని కోల్పోయిందని, ఓట్ల గల్లంతు ఎంత పెద్ద ప్రభావం చూపుతుందో ఇది స్పష్టం చేస్తుందని ఆయన వివరించారు. **భవిష్యత్ రాజకీయాలపై కేటీఆర్ అభిప్రాయాలు:** ఉత్తర భారతదేశంలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ అంటే తనకు అభిమానం ఉందని కేటీఆర్ అన్నారు. దక్షిణ భారతదేశం నుంచి శశిథరూర్‌కు మంచి భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. "భారతీయత మాత్రమే కోట్లాది మందిని కలిపి ఉంచగలుగుతుంది. ముందు దేశం.. ఆ తర్వాతే ప్రాంతం, మతం, కులం" అని కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ వ్యాఖ్యల ద్వారా, నియోజకవర్గాల పునర్విభజన, భాషా విధానం, ఎన్నికల పారదర్శకత వంటి కీలక అంశాలపై దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను, ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీ వైఖరిని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మరోసారి విదేశీ పర్యటనకు నరేంద్ర మోదీ..

**• బ్రిటన్, మాల్దీవుల్లో ప్రధాని టూర్**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ: జులై 20:**ప్రధాని నరేంద్ర మోదీ జులై 23-24 తేదీల్లో బ్రిటన్‌లో పర్యటించనున్నారు. ఇది మోదీకి నాల్గో అధికారిక పర్యటన కానున్నది. అనంతరం ప్రధాని మోదీ జులై 25-26 తేదీల్లో మాల్దీవుల్లో పర్యటించను న్నారు. ఆ దేశ అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ మోయిజు ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ మాల్దీవుల పర్యటనకు వెళ్లబోతున్నారు. ఇది ఆయనకు మూడో మల్దీవుల పర్యటన. అధ్యక్షుడు మోయిజు మాల్దీవుల్లో అధికారం చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మాల్దీవుల పర్యటన ఒక విదేశీ దేశాధినేత తొలి పర్యటన కానున్నది. యూకే పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్‌తో వివిధ అంశాలపై చర్చించనున్నారు. ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై ఇద్దరు నాయకుల మధ్య చర్చలు జరగనున్నాయి. ప్రధానమంత్రి మోదీ తన యూకే పర్యటన సందర్భంగా కింగ్ చార్లెస్-3ను సైతం కలిసే అవకాశం ఉన్నది. రెండు దేశాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం, పురోగతిపై చర్చించనున్నాయి. వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, ఆవిష్కరణ, భద్రత, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, విద్య, ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరచడం తదితర అంశాలపై చర్చలుంటాయి. జూలై 26న జరిగే మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రధానమంత్రి మోదీ ముఖ్య అతిథిగా హాజరవుతారు. వివిధ అంశాలపై మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజుతో ప్రధాని మోదీ



ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత్-మాల్దీవులు ఉమ్మడి ఆర్థిక, సముద్ర భద్రతా ఒప్పందంపై పురోగతిని ఇద్దరు నాయకులు సమీక్షిస్తారు. 2024 అక్టోబర్‌లో మొహమ్మద్ మొయిజు భారతదేశాన్ని సందర్శించినప్పుడు రెండు దేశాల మధ్య ఈ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే.

# సాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు

(మొదటి పేజీ తరువాయి)

242.72 టీఎంసీలకు చేరుకుంది. సాగర్ నిండాలంటే ఇంకా 69 టీఎంసీలు అవసరం. ఎగువన ఉన్న జలాశయాల నుంచి భారీగా వరద విడుదల చేస్తున్న నేపథ్యంలో మరో మూడు నాలుగు రోజుల్లో నాగార్జున సాగర్ నిండుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. జూరాల, సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 1,56,327 క్యూసెక్కులు చేరుతుండగా.. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 68 వేల క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నాయి. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 20వేల క్యూసెక్కులు, హంద్రీనీవా కోసం 1,013 క్యూసెక్కులను ఏపీ తీసుకుంటుండగా, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 1,600 క్యూసెక్కులను తెలంగాణ తీసుకుంటోంది. మహారాష్ట్ర, కర్ణాటకల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కృష్ణా ప్రధాన పాయతోపాటు మలప్రభ, ఘటప్రభలు వరదెత్తుతున్నాయి. దాంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ఉధృతి పెరిగింది. ఆల్మట్టి డ్యామ్‌లోకి 94వేల క్యూసెక్కులు చేరుతుండగా.. 90 వేల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. నారాయణపూర్ డ్యామ్‌లోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.01 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టులోకి 1.15 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.22 లక్షల క్యూసెక్కులను దిగు వకు వదిలేస్తున్నారు. తుంగభద్ర డ్యామ్‌కి వస్తున్న 39,339 క్యూసెక్కుల వరదను వచ్చిందొచ్చినట్టుగా దిగువన శ్రీశైలంకు విడుదల చేస్తున్నారు



# వైసిపి ఎంపీ మిథున్ రెడ్డికి రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

పర్చారు.మిథున్‌రెడ్డి అరెస్టుకు 29 కారణాలను సిట్ కోర్టుకు నివేదించింది. సెక్షన్ 409, 420, 120(బీ), రెడ్‌విత్ 34, 37, ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్టు 7, 7ఏ, 8, 13(1)(బీ), 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు తెలిపింది.సిట్ తరఫున న్యాయవాది కోటేశ్వరరావు, మిథున్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపిం చారు. పోలీస్ కస్టడీకి తీసుకోవాల్సి ఉన్నందున గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ ఇవ్వాలని సిట్ తరఫు న్యాయవాది కోరారు. మిథున్‌రెడ్డి వై కేటగిరీ భద్రత కలిగిన ఎంపీ అని, రిమాండ్ విధిస్తే భద్రత దృష్ట్యా నెల్లూరు జైలులో ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని ఆయన తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. మిథున్‌రెడ్డి ప్యానెల్ స్పీకర్‌గా పనిచేశారని, ఆయన అరెస్టుపై స్పీకర్‌కు సమాచారం ఇవ్వలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం ఆగస్టు 1 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# తప్పుడు ప్రచారం తగదు..

**• పాశ్చాత్య మీడియాకు కేంద్ర మంత్రి చురకలు**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ: జులై 20:** అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనపై పాశ్చాత్య మీడియా కథనాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తప్పుపట్టారు. విమాన ప్రమాదంపై తుది నివేదిక రాకుండానే వ్యాఖ్యలు చేయడం మంచి పని కాదని సూచించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో హిండాన్ ఎయిర్‌పోర్ట్ నుంచి తొమ్మిది సిటీలకు ఇండిగో విమాన సర్వీసులను మంత్రి ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన తాజా వ్యాఖ్యలు చేశారు.'ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనకు సంబంధించి తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఇప్పటికే పాశ్చాత్య మీడియా సంస్థలకు ఏఏఐబీ విజ్ఞప్తి చేసింది. అయినప్పటికీ స్వప్రయోజనాల కోసం తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు. ఏఏఐబీపై నాకు నమ్మకం ఉంది. బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేయడంలో ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అసాధారణ ప్రతిభ చూపించింది. దర్యాప్తుపై తుది నివేదిక రాకుండా ఎవరూ ఎలాంటి నిర్ధారణకు రావద్దు' అని మంత్రి పునరుద్ఘాటించారు.

# మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతి , వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై క్షేత్రస్థాయిలో మార్నింగ్ వాక్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిని,వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా కాలనీలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఎక్కడికి వచ్చాయో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే త్వరితగతన బిల్లులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఇసుక పట్ల అధికారులు పర్మిషన్ ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఎవరికి ఇల్లు రాలేదని ఈ ప్రభుత్వంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని,మొదటి విడతగా ఆలేరు నియోజకవర్గంలో 3500 ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. అదేవిధంగా,ఇందిరమ్మ ఇండ్లను ఈ ప్రజాప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. అదే విధంగా పలు కాలనీల్లో ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు లేవని వాటిని పరిశీలించి విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరెందర్ గుప్తా, తాజామాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్,మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్, పట్టణ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు పోతగానీ మల్లేశం గౌడ్,నాయకులు నాగం లక్ష్మారెడ్డి,తండ శ్రీశైలం గౌడ్, దొంతరబోయిన భాస్కర్, యాస మురలీదర్ రెడ్డి,మహిళ కాంగ్రెసు నాయకురాలులు, యువజన కాంగ్రెసు పార్టీ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు, కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు,బీర్ల అభిమానులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# పెన్షన్ పెంపుకొరకై హలో విహెచ్పీఎస్ చలో భువనగిరి

**● వికలాంగులకు 4000 నుండి 6000 రూపాయలు వృద్ధులు వితంతువులకు 2000 నుండి 4000 రూపాయల పెన్షన్ పెంపుకొరకై హలో విహెచ్పిఎస్ చలో భువనగిరి ● జూలై నెల 22న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక ● యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కేంద్రంతో పాటుగా చాడ, ముత్తిరెడ్డిగూడెం గ్రామాల్లో విహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ● ముఖ్య అతిథులుగా ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ● విహెచ్పిఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కేంద్రంతోపాటుగా చాడ, ముత్తిరెడ్డిగూడెం గ్రామాల్లో విహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,విహెచ్పిఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్ లు హాజరై మాట్లాడుతూ జూలై 22వ తేదీన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ భువనగిరి జిల్లా కేంద్రానికి రాబోతున్నారు. కావునా జిల్లాలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో విహెచ్పిఎస్ ఆసరా పెన్షన్ హక్కుల పోరాట సమితి నాయకత్వం అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,విహెచ్పిఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్,ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ,ఎంఆర్పిఎస్ మండల కన్వీనర్లు తుడుం గణేష్ మాదిగ,ఆడేపు శ్రీనివాస్ మాదిగ, గంధమల్ల శ్రీను మాదిగ,చిట్టిగళ్ల ఉప్పలయ్య, విహెచ్పీఎస్ జిల్లా నాయకులు ఎండీ ఉస్మాన్, ఎండీ యూనిస్, ఆదూనూరి రవి, గుర్రాల స్వామి, సకినాల రవి, గంధమల్ల రాములు, మల్గా వెంకటేష్, స్వామి, దేవళ్ళ ఐలయ్య, సీనియర్ నాయకులు కవి భైరపాక స్వామి, బీబీనగర్ లక్ష్మణ్, సుక్క రామ స్వామి, కందుల రాంచందర్, కందుల బాబు, సుక్క పరుశరాములు, సుక్క మాతయ్య, సుక్క స్వామి, గూడెం శ్రీను,గంధమల్ల నర్సింహ్మా, చిట్టిగళ్ల మహేందర్, నవీన్, శ్రీకాంత్, ఆడేపు లక్ష్మి,భాగ్యమ్మ, గంధమల్ల శ్రీను మాదిగ, పాల్గొన్నారు.

# సంప్రదాయం..ఐక్యతకు ప్రతీక వనభోజనాలు


**- ప్రకృతి ఒడిలో ఆనంద క్షణాలు**
**- బేడ బుడగ జంగాల వనభోజన సంబురం**
**- ఎన్ బీబీజీర్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం), జూలై20:** సంప్రదాయం, ఐక్యతకు ప్రతీక వనభోజనాలు అని నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు అన్నారు. ఆదివారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని కంటాయిపాలెం రోడ్డులో వనంలో నర్కుటి అబ్బ స్వామి, తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి జర్నలిస్ట్ పస్తం సాంబ,నర్కుటి జంప,భూతం నరసింహ ల ఆధ్వర్యంలో ఘనంగా వనభోజనాలు నిర్వహించి. వనదేవతకి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎన్ బీబీజీర్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు పాల్గొని ఆయన మాట్లాడుతూ.... ప్రకృతికి దగ్గరగా గడపడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తు oదని అన్నారు. వనదేవత ఆశీస్సులు అందరి మీద ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆ దేవత తమ సమాజాన్ని, ప్రజలను అన్ని ఆపదల నుండి కాపాడాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ వనభోజనాలు బేడ జంగం సమాజ ఐక్యతకు, సంప్రదాయాల పట్ల వారి ప్రగాఢ నిబద్ధతకు నిదర్శనమని ఆయన పునరుద్ఘాటించారు. నర్కుటి అబ్బ స్వామి, తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి జర్నలిస్ట్ పస్తం సాంబ,నర్కుటి జంప,భూతం నరసింహ వీరు మాట్లాడుతూ.. వనదేవత మన బేడ బుడగ జంగల అందర్నీ కాపాడాలని భగవంతుని కోరడం జరిగింది. నేషనల్ బేడ (బుడగ) జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య,కంటేపాలెం కుల పెద్దమనిషి సిరిపాటి లచ్చన,నర్కుటి మద్దయ్య, నర్కుటి రాకేష్,కిన్నెర మస్తాన్, కొండపల్లి సాయిబాబా, పస్తం సాయికృష్ణ,పస్తం నరేందర్,నర్కుటి చిన్న వెంకన్న,మాదేని వీరయ్య,సతీష్,తూర్పాటి రవి,జంప, నర్కుటి వెంకన్న వంటి పలువురు కుల నాయకులు, పెద్దలు,బేడ జంగం సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవత ఆటో యూనియన్ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక

**- గౌరవ అధ్యక్షులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నవత ఆటో యూనియన్ అనుబంధ నవత ఆటో యూనియన్ కార్యవర్గ కమిటీ లు నెక్కొండ మండల కేంద్రంలో సమావేశం జరిగింది. నెక్కొండ మండల నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా సుంటిరెడ్డి రంజిత్ రెడ్డి. అధ్యక్షులు గా మోడెం సురేష్, ఉపాధ్యక్షులుగా వడ్లకొండ శ్రీనివాస్, ముఖ్య కార్యదర్శి పొదిల సుభాష్ ,సహాయ కార్యదర్శి నాగరాజు, కోశాధికారి పెండ్యాల రాజు నెంబర్లు పొదిల సురేష్, ఎం వీరారెడ్డి, శ్రీరంగం శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు బి పుల్య, కెవిన్ స్వామి, ఎరుకల రాజు, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు

**- గ్రామ దేవతలకు బోనాల సమర్పణ**





**తొలి అక్షరం/పాపన్నపేట జులై 20:** మండల కేంద్రం పాపన్నపేట లో ఉన్న ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మలకు ఆషాడ మాసం పురస్కరించుకొని ఆదివారం మున్నూరు కాపు సంఘం సభ్యులు బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో వేప కొమ్మలు, కుంకుమ, పసుపు, పూలు, నైవేద్యంతో అందంగా అలంకరించిన కుండలను మహిళలు నెత్తిన పెట్టుకొని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. యువకులు, పోతురాజులు డీజే చప్పుల మధ్య నృత్యం చేస్తూ సందడి చేశారు. ఇ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పెద్దలు, సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బంధుమిత్రులతో సందడి వాతావరణం నెలకొంది.

## నేషనల్ స్టార్స్ ఎక్సెలెన్స్ అవార్డు ఎన్నికైన జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా షోటో ఖాన్ మాస్టర్ శివక్రిష్ణ గౌడ్



**తొలి అక్షరం/కొత్తూరు, జులై 20:** ఈరోజు జరిగిన వై ఎంకె అకాడమీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలొ విజయవాడ పట్టణంలోని గుజ్జల సరళ దేవి ఫంక్షన్ హాల్ లో ఈరోజు నేషనల్ స్టార్స్ ఎక్సెన్స్ అవార్డు నిర్వహించినారు. రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా షోటో ఖన్ కరాటే మాస్టర్ చేగురి శివక్రిష్ణ గౌడ్ నీ వై ఎం కె అకాడమీ మాస్టర్ రూపస్ పాల్ మరియు సినీ హీరో భానుచందర్ సార్ చేతుల మీదుగా షాల్వతో సన్మానం చేసి సర్టిఫికెట్ మరియు మెడల్ అందజేసిన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



తొలి అక్షరం/రామన్నపేట జులై 20: రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టి సైదులు మనవడి మొదటి పుట్టినరోజు వేడుక చిట్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్‌లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోష బోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి నాయకులు జంగిలి నరసింహ కోళ్ల కిషన్ పోతుల స్వామి మేడి రాజు పూనుగంటి శ్రీనివాసరావు పావిరాల నరసింహ కర్రె శీను పాల్గొనడం జరిగింది


## ఇందిరమ్మ ఇండ్లకు స్థాపన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



తొలి అక్షరం/రామన్నపేట జూలై 20: తేది 20-07-2025 (ఆదివారం) నాడు రామన్నపేట మండలంలోని కొత్తగూడెం, లక్ష్మపురం, శోభనాద్రిపురం, నీర్నేముల గ్రామంలో మంజూర్కైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి రామన్నపేట మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు నందు రూ. 1 కోటి 7 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు, ఆర్. ఓ ప్లాంట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి లి మాజీ జెడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్ తాజా మాజీ సర్పంచ్ లు గుత్తా .నర్సిరెడ్డి బొక్క.పురుషోత్తం రెడ్డి చిల్లర కైలాసం తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్‌కి జన్మదిన శుభాకాంక్షలు

- తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 20: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్ కి జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి.

## మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 20: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యా గౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా వారు బిక్షమయ్య గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగ శ్రీనివాస్, కంబాలపెల్లి సురేందర్, దండు నవీన్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# పడమటి గూడెం గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

- ప్రజా ప్రభుత్వంలో అబివృద్ధి లక్ష్యం
- కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అన్ని అభివృద్ధి పనులు



తొలి అక్షరం/నర్సింహులపేట జులై 20: మండలం పడమటి గూడెం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పలయ్యలి ఆధ్వర్యంలో బొడ్రాయి సెంటర్ల డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఉప సభ పతి రామచందర్ నాయక్ గారి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ సలహా సూచన మేరకు జక్కుల మానసకు చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ ప్రజాపాలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరి ఇంటి దగ్గరికి వెళ్లి సంక్షేమ పథకాలను ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉంటుందని వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో పాటు ప్రతి పేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు ఇస్తామని వారు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంతో మంది నిరుపేదలకు గ్రామ కార్యకర్తలు కలిసికట్టుగా అనేక రకాల సేవా కార్యక్రమాలు చేశారని వారు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం పనిచేస్తూ ముందుకు సాగుతామని వారు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో నిరుపేదలకు ఇండ్లు ప్రారంభం పునాది లెవెల్ లో ఉన్నాయని మరో 70 ఇల్లు టార్గెట్ చేసి కడతారని దీనిపై ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రతాపరెడ్డి సొసైటీ డైరెక్టర్ ఏకసాయిలు గౌడ్ తెలంగాణ ఉద్యమకారుడు ఉపేందర్ గౌడ్ మధు గౌడ్ సైదులు బషీర్ భాష అశోక్ ముదిరాజ్ యకయ్య మండల సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# కొమ్మాయిగూడెం గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

- గుంతల మయమై ప్రమాదాల కారణమవుతున్న రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య



తొలి అక్షరం/రామన్నపేట, జూలై 20: కొమ్మయిగూడెం గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరిం చి రామన్నపేట నుండి పెద్దకాపర్తి వరకు గుంతల మయంగా మారిన రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొమ్మాయిగూడెం గ్రామ శాఖ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి బోర్లు సరిపడలేక గ్రామ ప్రజానీకానికి ఇంటి అవసరాల కోసం వాడుకునే నీరు సరిపడా అందక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతం నుండి ప్రభుత్వ అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు చొరవ చూపి నీటి సమస్య పరిష్కారం చేసి అదేవిధంగా రామన్నపేట పోలీస్ స్టేషన్ నుండి పెద్దకాపర్తి వరకు వెళ్లే రోడ్డు తక్షణమే ఆర్, బి అధికారులు స్పందించి నూతన రోడ్డును వేయాలని అన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువ పునర్నిర్మాణ పనులలో పేదల ఇండ్లు,ఇంటి స్థలాలు తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని కట్టుకున్న ఇండ్లను తొలగిస్తామంటే ఊరుకునేది లేదనిఅన్నారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, శాఖా కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు అంతటి సత్తయ్య,ఎర్ర రవీందర్,ఎర్ర కాటమయ్య, పొట్లచెరువు నాగయ్య,సాగర్ల శేఖర్, అంతటి నరసింహ, గుణగంటి మల్లేశం, శానగొండ రామచంద్రం,పొట్లచెరువు రాధ, ఆకిటి శీను,జల్లెల మల్లేశం, పొలగోని స్వామి,ఆకటి మల్లేశం, మచ్చ నరేష్,జాల నరేష్, శానగొండ నవ్య తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్‌ని ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి





తొలి అక్షరం/నెక్కొండ జూలై 20: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సాయిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నింగినేని శివారెడ్డి, సాయిరెడ్డి ఏర్పాటు చేసిన వెంకట నరసింహారెడ్డి ఫీలింగ్ ని ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,జిల్లా కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు మాధాటి శ్రీనివాస్, లౌడియ తిరుమల్,,ఆవుల శ్రీనివాస్ మండల ఉప అధ్యక్షులు గరికపాటి హన్మంతా రావు, మండల కోశాధికారి కెవి సుబ్బారెడ్డి,కార్యదర్శి కర్ర చెన్నా రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,దుడిమెట్ల కొమురయ్య, బొమ్మెరబోయిన రమేష్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మండల నాయకులు చల్ల పాపిరెడ్డి,మెరుగు విజయ్,, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ అన్వర్,అఫ్జల్,ఈదునూరి ప్రభాకర్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్ర బోయిన శ్రీకాంత్,బానోత్ శ్రీకాంత్, రావుల రాజు,మాజీ ఎంపీటీసీ రవి,రాజశేఖర్,వుసిల్లపటి రాజు,బొల్లబోయిన సురేష్, బదవత్ సూర్య, చిన్న సాయిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రాములు, మాజీ ఎంపీటీసీ బండారుపెల్లి శ్రీనివాస్, సంజీవ రెడ్డి, పెండ్లి రవి,పెండ్లి యకయ్య, నాకిరెడ్డి కుమారస్వామి మహేందర్ వెంకన్న నర్సయ్య రాజు, సంపత్ ఐలయ్య రమణారెడ్డి హనమంత్ రెడ్డి బాణోత్ రవికుమార్,ధన్సింగ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలు పరిష్కరించకపోతే సిఎం ఇంటి ముందు ధర్నా

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయన్న
- నీళ్లు ఎన్ని రోజుల్లో విడుదల చేస్తారో చెప్పండి



పెద్దవంగర జులై 20(తొలి అక్షరం): రైతులకోసం పాదయాత్ర చేస్తే దాన్ని కూడా వక్రీకరించడం వాళ్ళ మూర్ఖత్వానికి నిదర్శనం మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావురైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రోజుల్లో నీళ్లు వదులుతారో చెప్పండి అప్పటివరకు వేచి చూస్తాం తదుపరి కార్యాచరణ పాదయాత్ర చేసి ఈ ప్రభుత్వం మెడలు వంచి అయినా సరే రైతులకు సాగునీరు అందియడమే మా ఉద్దేశం.ప్రతి చోట కాలువల వెంబడి సాగులో ఉన్న ఎండిపోతున్నాయి.రైతులకు భరోసాగా ఈ రైతు పాదయాత్ర చేపట్టానని, వానాకాలం పంటలకు నీళ్లు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం.. అన్నదాతల పట్ల కపట ప్రేమ చూపుతోందని వాపోయారు.కాంగ్రెస్ ప్రభుత్వనికి పంటలపై ముందు చూపు లేదన్నారు.కాలువలకు నీళ్లు ఇవ్వకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిముందు రైతులతో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తానని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి హయాంలో ఇక్కడి శాసనసభ్యులు,అధికారులు నిద్రావస్థలో పని చేస్తున్నారని, కానీ కేసీఆర్ హయాంలో రైతులకు దేవాదుల, ఎస్ఆర్ఎస్పి ద్వారా 360 రోజులు నీళ్లు అందించామన్నారు.మూడు నెలల ముందే సమీక్షలు చేసి చెరువులు నిండు కుండాల నింపే ప్రణాళికలు సిద్ధం చేశామని గుర్తు చేశారు. రెండేళ్ల నుంచి రైతులు అరిగోసా పడుతున్నారని,ఇప్పటికైనా కాలయాపన చేయడం మానుకోవాలి అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే వేలా ఎకరాలు నీళ్లు లేక ఎండిపోయాయని, రైతులకు రైతు బంధు, రైతు భీమా, రుణ మాఫీ లేదని ఎద్దేవా చేశారు.సర్కార్ దొంగ హామీలు దేవుడెరుగు రైతులను మోసం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజుల్లో గా నీళ్లు వదలక పోతే ఈ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు, రైతుల సమస్యలు పరిష్కరించకపోతే రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లొ మండలం పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య. ప్రధానకార్యదర్శి శ్రీరామ్ సంజయ్. సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ. సోమనర్సింహారెడ్డి. శ్రీరామ్ సుదీర్. అనిల్. రామ్మూర్తి. నాయకులు తదితరులు పాల్గొన్నారు

# "22 జులై ఛలో గన్ పార్క్" విజయవంతం చేయండి!

- టియుఎఫ్ రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్
- ఉద్యమకారులకు ప్రత్యేక కమిటీ
- ఉద్యమకారులకు 250 గజాల స్థలం
- 25 వేల పెన్షన్ ఇవ్వాలి
- ఉచిత రవాణా కల్పించాలి
- ఉచిత వైద్యం కల్పించాలి



తొలి అక్షరం/రామన్నపేట జులై 20: తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు తమ హక్కుల కోసం మరోసారి పోరాటానికి సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, టీయూఎఫ్ రాష్ట్ర మైనారిటీ సెల్ షేక్ చాంద్ ఆధ్వర్యంలో జూలై 22న గన్ పార్క్ వద్ద నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఉద్యమ నాయకులను కలిసి, తాము అధికారంలోకి వస్తే అన్ని రకాలుగా ఆదుకుంటామని మేనిఫెస్టోలో పొందుపరిచింది. అయితే, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ హామీలను విస్మరించిందని ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు తమ ఆస్తులను అమ్ముకొని, ఎన్నో త్యాగాలు చేశారని, రాస్తారోకోలు, ధర్నాలు, వంట వార్పు, మిలియన్ మార్చ్, రైల్ రోకో వంటి అనేక కార్యక్రమాల్లో పాల్గొని జైలు జీవితం కూడా అనుభవించారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనారిటీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ అన్నారుఉద్యమకారుల ప్రధాన డిమాండ్లు:ప్రత్యేక కమిటీ: ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలి.అర్హులైన ప్రతి ఉద్యమకారికి 250 గజాల స్థలం కేటాయించాలి. 25 వేల పెన్షన్: ఉద్యమకారులకు నెలకు ఉచిత రవాణా: ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి. ఉచిత వైద్యం: సమగ్ర ఉచిత వైద్య సేవలు అందించాలి. కాంగ్రెస్ ప్రభుత్వంనిర్లక్ష్యం చేయొద్దని. ఉద్యమకారులను విస్మరిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేయాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారుల డిమాండ్లను గుర్తించి, వారి సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వెంటనే ఉద్యమ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ "ఛలో గన్ పార్క్" నిరసన కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యమ సంఘాలు, విద్యార్థి మరియు కళాకారుల సంఘాలు హాజరై మద్దతు పలకాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షుడు నోముల శంకర్ ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగన్నఉద్యమ నాయకులు ఎండి ఇమామ్ సాబ్ గుండపల్లి బాలయ్య వంగాల యాదయ్య బి. లింగస్వామి హరికృష్ణ గంగాపురం యాదన్న తదితరులు పాల్గొన్నారు

## సోషల్ మీడియా వారియర్ మహమ్మద్ ఆసిఫ్ ఆధ్వర్యంలో నూతన మండల అధ్యక్షుడుకి సన్మానం



తొలిఅక్షరం/నర్సంపేట జులై 20: నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండలం కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎంపికైనా సిద్దేన రమేష్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసిన చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మహ్మద్ ఆసిఫ్ ఝుల్లి కాంగ్రెస్ యువజన నాయకులు ఇండ్ల సునీల్,మెండె విజేందర్,పిల్లల వీరన్న,అంబాల రంజిత్ కూమార్, నాసం నవీన్,పోలిశెట్టి సతీష్, సముద్రాల బిక్షం మరియు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి,మంద యాకయ్య గౌడ్,కందిక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సంవత్సరీకానికి హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రావుల చిన్న మల్లారెడ్డి సతీమణి సంవత్సరీకానికి హాజరైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల చిన్న మల్లారెడ్డి సతీమణి సంవత్సరీకానికి విచ్చేసి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, ఈకార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,జిల్లా కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు మాధాటి శ్రీనివాస్, లౌడియ తిరుమల్, ఆవుల శ్రీనివాస్, మండల ఉప అధ్యక్షులు గరికపాటి హన్మంతా రావు,మండల కోశాధికారి కెవి సుబ్బారెడ్డి,కార్యదర్శి కర్ర చెన్నా రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దుడిమెట్ల కొమురయ్య,బొమ్మెరబోయిన రమేష్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,మండల నాయకులు చల్ల పాపిరెడ్డి,మేరుగు విజయ్, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ అన్వర్, అఫ్జల్ ఈదునూరి ప్రభాకర్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్ర బోయిన శ్రీకాంత్, బానోత్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ చెస్ దినోత్సవ వేడుకలు







**తొలి అక్షరం/షాద్ నగర్, జూలై 20:** ప్రపంచ చెస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆదివారం షాద్‌నగర్ చెస్ అకాడమీ ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. చెస్ మాస్టర్ జగన్ ఆధ్వర్యంలో చిన్నారులతో పాటు పలువురు చదరంగం క్రీడాకారులు పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు చదరంగం పోటీలు నిర్వహించగా,వివిధ వయస్సు వర్గాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో మెరుగైన ప్రదర్శన చేసిన విజేతలకు చెస్ మాస్టర్ జగన్ గోల్డ్ మెడల్స్ అందజేశారు. విజేతలలో ఆ న ం దో త్సా వా లు వెల్లివిరిచాయి. చదరంగం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ మాస్టర్ జగన్ మాట్లాడుతూ...చదరంగం కేవలం ఆట కాదు,అది మానసికాభివృద్ధికి దోహదపడే విద్య. ఈ ఆట ద్వారా పిల్లల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, సమస్యల పరిష్కార సామర్థ్యం పెరుగుతాయి. చదరంగంలో ప్రావీణ్యం సాధించడం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. చదరంగం క్రీడను ప్రతి చిన్నారికి పరిచయం చేసి, ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారుల తల్లిదండ్రులు, చెస్ అకాడమీ సభ్యులు, స్థానిక ప్రతినిధులు సంఘీభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో చదరంగం పట్ల ఉన్న ఆసక్తిని చూసి అందరూ హర్షం వ్యక్తం చేశారు. షాద్ నగర్ చెస్ అకాడమీ తరఫున ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలి

- బోనాల సందర్భంగా పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- పూజా కార్యక్రమాలలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- 6వ వార్డులో పోచమ్మ బోనాలు



**తొలి అక్షరం/షాద్ నగర్, జూలై 20:** అమ్మ వారి అనుగ్రహం అందరిపై ఉండాలని ప్రజలందరు అమ్మవారి ఆశీస్సులతో సుఖశాంతులతో ఉండేలా దీవించమ్మ అని వేడుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. షాద్ నగర్ పట్టణంలోని 6వ వార్డ్ లో జరుగుతున్న పోచమ్మ బోనాలలో బాగంగా పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్సి నాగర కుంట నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ లత శ్రీశైలం గౌడ్,విజయ్ కుమార్ రెడ్డి,కమిటీ ప్రెసిడెంట్ మంగ శంకర్,భాను శర్మ,సెక్రెటరీ శ్రీను,క్యాషియర్ షాప్ శ్రీశైలం,కాలనీ పెద్దలు అమర్నాథ్ రెడ్డి బ్యాంకు వెంకటయ్య, చంద్రశేఖర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ , శివ , వెంకన్న బాబు ,కిరణ్,బబ్లు రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,అనిల్,దినేష్ సాగర్,సుధీర్,మధు,గుట్ట రాజు, శబరిష్,అన్మరి రాజు,నరసింహ,జిజో జాన్సన్,పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మోత్కూల గూడ గ్రామంలో బోనాల పండుగ

- మోత్కుల గూడ గ్రామంలో ఘనంగా కోట మైసమ్మ తల్లి, పోచమ్మ తల్లీ బోనాలు పండుగ
- ఉత్సవంగా పోతరాజుల వేషధారణ ఆటపాటలు





**తొలి అక్షరం/నందిగామ, జూలై 20:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని నందిగామ మండలంలోని మోత్కూల గూడ గ్రామంలో కోట మైసమ్మ తల్లి, పోచమ్మ తల్లి బోనాలు పండుగను పురస్కరించుకొని, గ్రామం పెద్దల సమక్షంలో ఎంతో భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. గ్రామలోని మహిళలు సంప్రదాయ దుస్తుల్లో తలపై బోనాలను ఎత్తుకొని, వాటిని వేపకొమ్మలతో అలంకరించి, పల్లకీ శోభను తలపించేలా ఊరేగింపుగా బయలుదేరారు. ఊరేగింపులో ముందుగా అలంకరించిన తొట్టెలు చేతబట్టిన గ్రామ పెద్దలు,యువకులు నడుచుకుంటూ ముందుకు సాగగా, వెనుక వున్న మహిళలు డప్పుల చప్పుళ్ల మధ్య బోనాలతో నడుస్తూ భక్తిస్థాయిలో అమ్మవారిని ఆరాధించారు. ఈ బోనాల పండుగ ఎంతో చరిత్ర కలదు. పోతురాజుల వేషధారణ డబ్బులు, ఆటపాటలు విన్యాసాలు అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ గ్రామవాసులు ఎంతో ఆధ్యాత్మిక వాతావరణంలో గ్రామం మునిగిపోయింది. ఇంటింటి మహిళలు బయటకు వచ్చి, బోనలు తీసుకెళు _న్న మహిళల కాళ్లకు నీళ్లు పారబోసి, దండం పెట్టుకుంటూ, తమ భక్తిభిమానాన్ని చాటుకున్నారు. ఈ గొప్ప ఉత్సవం చివరగా పోచమ్మ తల్లి ఆలయం వద్ద ముగిసింది. అక్కడ భక్తులు తమ తమ బోనాలను సమర్పిస్తూ"మమ్ము చల్లగా చూడమ్మా మా ఇంట్లో సంతోషం కురిపించమ్మా" అంటూ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామంలోని పెద్దలు, యువకులు, మహిళలు, ప్రతి ఒక్కరు శాంతియుతంగా ముగియడంతో,గ్రామ వాసులంతా ఆనందంతో పాటు ఆధ్యాత్మిక తృప్తిని పొందారు. గ్రామీణ సాంప్రదాయం, మహిళల భక్తి, ఆచార సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ బోనాల పండుగ, గ్రామలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది.

# అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు

- నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని దీవెనలు ఉండాలి
- షాద్ నగర్ నియోజకవర్గంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్





**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, జూలై 20:** తెలంగాణ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం, గ్రామదేవతలను మనసారా ఆరాధించే పర్వదినం, అమ్మవార్లకు కుండ ద్వారా నైవేద్యాన్ని సమర్పించే ప్రత్యేక పూజా కార్యక్రమం, ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఫరూఖ్ నగర్ మండలం భీమారం, ఉప్పరిగడ్డ గ్రామాల్లో, షాద్ నగర్ పట్టణంలోని సాయి బాలాజీ కాలనీ, సాయిబాబ కాలనీ, ఆర్టీసీ కాలనీలలో నిర్వహించిన శ్రీ పోచమ్మ, శ్రీ మైసమ్మ అమ్మవార్ల బోనాల ఉత్సవాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై. రవీందర్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి యేటా గ్రామ దేవతలను కొలుస్తూ బోనాల ఉత్సవాలను జరుపుకోవడం మన తెలంగాణ సంస్కృతి అని, గ్రామదేవతల దీవెనలు ప్రజలపై ఉంటే పాడి పంటలు పుష్కలంగా పడడంతో పాటు సుఖ సంతోషాలతో ఉంటారని పేర్కొన్నారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలను పాటించడంతోపాటు మన ఇష్ట దైవాన్ని కొలిస్తే మనస్సు ప్రశాంతత ఉంటుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో జరిగే ఉత్సవాలలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ఈ ఉత్సవాలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు వెంకట్ రెడ్డి, వీరేశం గుప్తా, రంగయ్య గౌడ్, చందు నాయక్, చంద్రశేఖర్, రాములు నాయక్, సుధీర్, భిక్షపతి, లంకాల రాఘవేందర్ రెడ్డి, భాను శర్మ, శివ ఎస్పీ, భాస్కర్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ అహ్మద్ మాస్టర్ ఆధ్వర్యంలో బ్రూస్ లీ 52వ వర్ధంతి



**తొలి అక్షరం/షాద్ నగర్,జూలై 20:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ అహ్మద్ మాస్టర్ ఆధ్వర్యంలో బ్రూస్ లీ 52 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్ ఈ యుద్ధకళ పూర్తి చేయడానికి సహనం శక్తి సమయం చాలా అవసరం. కుంగ్ ఫు చాలా ప్రాచీనమైనదిగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఆత్మరక్షణలో భాగంగా కుంఫు ఎంతో దోహదపడుతుందని అలానే బ్రూస్ లీ తన జీవితాంతం మార్షల్ ఆర్ట్ కు ఎంతో ఎన్నో సేవలు చేశారని అతనిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు అప్లై చేసుకోగలరు

**- ప్రిన్సిపల్ డిగ్రీ కాలేజ్ రామన్నపేట**

**తొలి అక్షరం/రామన్నపేట జూలై 20:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట యందు 2025-26 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్జెక్టుల వారి ఖాళీలు కంప్యూటర్ సైన్స్-1, డైరీ సైన్స్-1 ఇంగ్లీష్-1, తెలుగు-1, పొలిటికల్ సైన్స్-1, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-1, కామర్స్-1 ఉన్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు గాను సంబంధిత సబ్జెక్టు పిజీలో జనరల్ ,బి.సి అభ్యర్థులు 55 శాతం మార్కులు మరియు ఎస్సీ ఎస్టీలు అయితే 50% మార్కులు ఉన్నవారు అర్హులని మరియు ఎంపిక లో నెట్, సెట్ పీహెచ్డీ లతో పాటు బోధనా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలవారు ఈ నెల 23 వ తేదీ సాయంత్రం మూడు గంటల లోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు 24వ తేదీ ఉదయం 10 గంటలకు కళాశాల ఆవరణలో ఉంటాయని తెలిపారు

# ఘనంగా బ్రూస్ లీ 52వ వర్ధంతి జరుపుకున్న కుంగ్ ఫు విద్యార్థులు



**తొలి అక్షరం/కొందుర్గు, జూలై 20:** షాద్ నగర్ నియోజకవర్గం లోని కొందుర్గు మండలంలోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ గ్రౌండ్లో న్యూ మాంక్స్ కుంగ్ ఫూ ఆధ్వర్యంలో కుంగ్ ఫు లెజెండ్ అయినటువంటి బ్రూస్ లీ 52వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు అలాగే కుంగ్ ఫు విద్యార్థులు బ్రూస్ లీ చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్నటువంటి కుంగ్ ఫు విద్యార్థులు ప్రపంచంలో బ్రూస్ లీ ని కుంగ్ ఫు లెజెండ్ గా పిలువబడ్డారు వారి చిత్రపటనికి మరియు కొవ్వొత్తుల తొ నివాళి అర్పించిన కుంగ్ ఫు విద్యార్థులు మరియు విద్యార్థినిలు మరియు మాస్టర్లు కొందుర్గు బోయ రాజు, రావిర్యాల రామకృష్ణ మాస్టర్ అలాగే రాజు మాస్టర్ పాల్గొన్నారు. తెలంగాణ చీఫ్ ఇన్స్ట్రక్టర్ జిల్లెల్ల రమేష్ మాస్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కెజిబివిలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం: స్పెషల్ ఆఫీసర్ ఎం పద్మ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై20 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నవీ. అసక్తి కలిగిన విద్యార్థినులు కెజిబివిలో చేరి మంచి భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలని కెజివిబి మండల స్పెషల్ ఆఫీసర్ ఎం పద్మ కోరుతున్నారు. ఖాళీలు తరగతి వారిగా 6వ తరగతిలో 15బీ 7వ తరగతిలో 5బీ అదేవిధంగా 8వ మరియు 9వ తరగతులలో తల్లిదండ్రులు లేకుండా ఉన్న విద్యార్థినీలకు , తల్లి మరియు తండ్రిలో ఎవరో ఒకరు లేకుండా ఉన్న విద్యార్థినీలకు అవకాశం కల్పిచబడుననీ కెజివిబి స్పెషల్ ఆఫీసర్ పద్మ పత్రికలకు తెలిపారు.

# ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్‌కి జన్మదినోత్సవం

**- శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరీదీప్ రెడ్డి**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యా గౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా వారు బిక్షమయ్య గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరీదీప్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, తాజామాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ప్రతికంఠం శంతన్ రాజు,ఎర్ర నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# షాద్ నగర్ పట్టణంలో బోనాల పండుగ సందడి

- బోనాల జాతరలో చర్నకోలతో "ఎమ్మెల్యే శంకర్" ● షాద్ నగర్ లో"బోనాల తీన్మార్" ● ఆషాఢ మాసంలో బోనాల సందడితో జోష్ పెంచిన కాంగ్రెస్ శ్రేణులు ● పట్టణంలోని అనేక వార్డుల్లో ఎమ్మెల్యే శంకర్ "బోనాల పర్యటన" ● పోతురాజుల విన్యాసాలతో కలిసి నృత్యాలు - శివ సత్తుల పూనకాలు





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 20:** బోనాల జాతరలో ఏయ్ చిందేయ్.. శివమెత్తేయ్ అంటూ పోతురాజుల విన్యాసాలతో పాటు తనదైన శైలిలో చేతిలో చర్నకోల పట్టి అమ్మవారి ముందు చందులు వేసి ఆధ్యాత్మిక భక్తితో అలరించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆదివారం జరిగిన బోనాల సందర్భంగా పట్టణంలోని వివిధ కాలనీలలో ఆయన పర్యటించి బోనాల వేడుకల్లో హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హడావిడి చేశారు. భక్తులతో సమానంగా కలిసి ఆడిపాడుతూ అమ్మవారి అనుగ్రహం కోసం ముందుకు కదిలారు. ఆషాడ బోనాల సందర్భంగా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో 9 వార్డు మల్లికార్జున కాలనీలో, 6 వార్డు సాయిబాబా కాలనీలో 7 వార్డ్ సాయి బాలాజీ టౌన్ షీప్ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పోతురాజులతో కలసి నత్యాలు చేసిన ఎమ్మెల్యే నియోజక వర్గంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి,అగ్గనూర్ బస్వం,బాలరాజు గౌడ్,, శ్రీశైలం గౌడ్ కొప్పునూరి ప్రవీణ్, మురళీమోహన్ (అప్పి),, రాయికల్ శ్రీను, ఖదీర్, నరేష్, తుపాకుల శేఖర్, నెహ్రూ నాయక్, శ్రీను నాయక్, దిలీప్, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఫైర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 20:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. వారు మాట్లాడుతూ చేతగాని సన్నాసులను అసెంబ్లీ ఎలక్షన్లో ఇంటికి పంపించిన... పార్లమెంట్ ఎలక్షన్లో డిపాజిట్లు లేకుండా చేసిన బుద్ధి రాలేదని ఎద్దేవ చేశారు. హీరోయిన్లవి, రాజకీయ నాయకులవి, న్యాయమూర్తులవి, భార్యాభర్తలు మాట్లాడుకునే ఫోన్ సంభాషణ కూడా విన్న సిగ్గులేని సన్నాసులని అన్నారు. అభివృద్ధి చేయకుండా జల్సాలు చేసుకుంటూ అధికారాన్ని అనుభవించారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని కేటీఆర్ అనడాన్ని చూస్తుంటే ఈ దరిద్రులకు జీవితంలో సిగ్గు రాదు అని అనిపిస్తుందని అన్నారు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

## ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి వినతిపత్రం అందజేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విప్ బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షుడు యాస సుభాష్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు లోడి మహేష్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మోలుగూరి రాజు, రాచమల్ల ప్రసాద్, చేపూరి సోమేశ్వర్ సాయి,బీసు భాస్కర్, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

### కొండా ఆనంద్ మరణ వార్తను తెలుసుకున్న విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/యాదాద్రి:** భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)లోని పద్మశాలి కుటుంబానికి చెందిన కొండా ఆనంద్ మృతి చెందారు . మరణ వార్తను తెలుసుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని అన్నారు. మృతుడు కొండా ఆనంద్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటానని మాట ఇచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి పద్మశాలి సంఘం అధ్యక్షులు తొర్ర విష్ణు ధన్యవాదాలు తెలిపారు .

## రాష్ట్ర మహిళా అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి పుట్టినరోజు శుభాకాంక్షలు

**కాంగ్రెసు పార్టీ రాష్ట్ర నాయకులు జక్కిలి ఐలయ్య యాదవ్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 20:** తెలంగాణ రాష్ట్ర మహిళా అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని ఆమె నివాసంలో ఆదివారం రోజు కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, నెట్టు శ్రీకాంత్, కరెంటోతూ గోపి, తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినవారిలో ఉన్నారు.



## ఈర్ష్యా ద్వేషాలు మంచివి కావు: సామాజిక వేత్త వంగూరి గంగిరెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 20:** సమాజంలో ఈర్ష ద్వేషాలు మంచివి కావని వాటి వల్ల వినాశనం తప్ప మరో ప్రయోజనం ఉండదని షాద్ నగర్ ప్రముఖ రచయిత కవి సామాజికవేత్త వంగూరి గంగిరెడ్డి అభిప్రాయపడ్డారు. జర్నలిస్ట్ కేపీని కలుసుకొని వాహనంపై దాడి ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడిన వారిని పోలీసు శాఖ ఖచ్చితంగా శిక్షించాలని ఆయన కోరారు. కారణాలు ఏవైనా అది వ్యక్తిగతమైన లేదా వృత్తి పరమైన ఈర్షద్వేషాలు మంచివి కావని సూచించారు. దాడి ఎందుకు జరిగిందో ఎందుకు చేశారు తెలియదు కానీ దీనిని మాత్రం తాము మీడియాపై జరిగిన దాడిగానే చూస్తామని కరాకండిగా చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టు ఏపీ సమాజంలో ఎందరికో సుపరిచితులని అతని కలం ద్వారా అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయని వృత్తిపరమైన లేదా ఇతర అంశాలలో లక్ష్యంగా చేసుకొని ఇలాంటి దాడులను చేసి భయపెట్టే విధంగా చూసేందుకు ఇలాంటివి చేస్తుంటారని ఇలాంటి వాటికి భయపడే ప్రసక్తే ఉండదని సమాజమే అండగా ఉంటుందని గంగిరెడ్డి స్పష్టం చేశారు. ఈ ఘటనను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఇలాంటి చేష్టలు సరికాని పోలీసులు వెంటనే దీనిపై కఠిన చర్యలు తీసుకొని మీడియాకు భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గంగిరెడ్డి పేర్కొన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఆత్మకూరు(ఎం)మండల పర్యటనలో ఇంద్రమ్మ ఇండ్లపై ప్రశ్నించిన బీజేపీ నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లోని హిందూ దేవాలయాల ముందు ప్రభుత్వ భూమిలో చెరువు శిఖంలో ఇందిరమ్మ ఇల్లుకు ఎలా అనుమతి ఇస్తారని నిలదీసిన బీజేపీ నాయకులు. చెరువులలో శిఖంలో కూడా ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవచ్చని ప్రభుత్వ భూములు ఎక్కడైనా పర్మిషన్ లేకుండా ఇంద్రమ్మ ఇల్లు కట్టొచ్చని ఊర్లో లేని వారు, స్థానికేతరులు కూడా ప్రభుత్వ భూమిలో ఇంధిరమ్మ ఇల్లుకు పర్మిషన్ లేకుండా కట్టుకోవచ్చని కాంగ్రెస్ ప్రభుత్వంలో సాధ్యం అని సమాధానం చెప్పిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్, బీజేవైఎం నాయకులు మజ్జిగ నరేష్, బిజెపి నాయకులు యాస వెంకట్ రెడ్డి,లోడి మహేష్, గడ్డం స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## యూనిటీ పీజీ కళాశాలలో నియామకాల ఎంపిక




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూలై 20 :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ పరిధిలోని రాయగిరిలో గల యూనిటీ పీజీ కళాశాలలో ప్రస్తుత ,గత సంవత్సర విద్యార్థినీ విద్యార్థులకు నియామకాల ప్రక్రియ ఘనంగా నిర్వహించారు.నిర్మాణ్ వ్యవస్థకు సంబంధించిన ఫాక్ట్ సెట్, హెచ్డిబి ఆర్థిక సేవలు, వీటెకీస్, అక్షయ హెచ్ఆర్ సర్వీసెస్ లు ,ఇన్ సురక్ష జీవిత మరియు సాధారణ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి విద్యార్థులను వివిధ ప్రక్రియల ద్వారా ఎంపిక చేశారు.నియామక ప్రక్రియలు వివిధ సంస్థ ప్రతినిధులు వీర మూర్తి, నవీన్ రెడ్డి, జితేందర్ ,హరి, అప్సర్ , భరత్, ఆనంద్ పాల్గొని చురుకైన విద్యార్థులను నియామకము చేశారు. కళాశాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా 46 మంది విద్యార్థులు రెండు లక్షల నుంచి నాలుగు లక్షల మధ్య ఎంపిక కావడం విశేషం. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ సోమచంద్, డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి, ఎంబీఏ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ శ్రీనివాస్ మరియు కళాశాల ఏఓ పి సునీత, కళాశాల హెచ్వోడి జి సురేష్ మరియు అధ్యాపక బృందం వీ రాధ ,వీ లతా , సంపత్ , నాగరాణి ,యమునా నరేందర్ ,ఉమా, క్రాంతి కుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదిగినప్పుడే సమాజం బాగుపడుతుంది

- వ్యాపారంలో అభివృద్ధి సాధించి ఆర్థికంగా ఎదగాలి: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ● పరిగి రోడ్‌లో సోషల్ ఫుడ్ కోర్ట్ ప్రారంభం





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 20:** యువత స్వశక్తితో ఎదిగినప్పుడే సమాజం బాగుపడుతుందని, వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించి ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణం పరిగి రోడ్ లో ప్రముఖ బండల వ్యాపారి సికెందర్ కొత్తగా మొదలుపెట్టిన సోషల్ ఫుడ్ కోర్ట్ హెూటల్ ను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్టమర్ లకు నాణ్యమైన, రుచికరమైన, శ్రేష్ఠమైన ఆహార పదార్థాలను అందించాలని కల్తీ లేని పదార్థాలను వాడకుండా మంచి పదార్థాలను వాడాలని సోషల్ ఫుడ్ కోర్ట్ యాజమాన్యాన్ని కి సూచనలు చేశారు. ఆర్థికంగా ఎదుగుతూ ఇంకా ఇలాంటి ఫుడ్ కోర్ట్ లు ఇంకా ఎన్నో పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా హెూటల్ యాజమాన్యం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పూలబొకే, శాలువా తో సన్మానం చేశారు. ఈ ప్రారంభోత్సవంలో యాజమాన్యం సికెందర్, సోహైల్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు జమ్రుడ్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, మహబూబ్, హైదర్ గోరి, జహంగీర్, మన్సూర్,జుబైర్, అబ్దుల్ హాఫీజ్, హమీద్, వసీమ్, అబేద్ బిన్ అలీ, అసిఫ్ బిన్ అలీ, నాదీం,సిరాజుద్దీన్, సమీయొద్దీన్, సోహైల్ హుస్సేన్, మొహమ్మద్ అసిఫ్ గోరి పాల్గొన్నారు.

## బిక్షపతి గౌడ్‌ను పరమర్శించిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 20:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బొడిగె బిక్షపతి ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యంతో ఆస్పత్రి లో చికిత్సపొంది డాక్టర్ ల సలహా మేరకు ఇంటి వద్ద ఉంటున్నారు. ఆదివారం అతనిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించి దైర్యం చెప్పడం జరిగింది. తదుపరి ట్రీట్మెంట్ కొరకు నిమ్స్ వైద్యులతో మాట్లాడి వైద్యం అందేలా చూస్తామని అధైర్య పడకుండా ఉండాలని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగాపురం మల్లేష్, స్థానిక గ్రామశాఖ అధ్యక్షుడు నూనె ముంతల సంతోష్ గౌడ్, సీనియర్ నాయకులు చాడా శశిధర్ రెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, రామకృష్ణ, ఏకు సంజీవరెడ్డి, ఓర్సు యాదగిరి, కొమ్మగాని బిక్షపతి, బొడిగె కిష్టయ్య, బచ్చె రాములు, పంతుల భూపాల్, పులి సత్తయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, బొడిగె మధు, బచ్చె లింగస్వామి, పల్లపు దుర్గేష్, గంధమల్ల చంద్రయ్య, పీట్ల అంజయ్య, గండికోట దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.


## సాహిత్య సదస్సులో పాల్గొని సన్మానం పొందిన తొర్ర ఉప్పలయ్య




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన తొర్ర ఉప్పలయ్య నేతకు ఉమ్మడి నల్లగొండ జిల్లా సాహిత్య సదస్సులో పాల్గొని సన్మానం పొందిన సందర్భంగా ఆయన మిత్రులు ఉప్పలయ్యకి శుభాభివందనాలు తెలిపారు. ఇలాంటి సన్మానాలను మరెన్నో పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు.

# సాయి గూడెం గ్రామంలో కుమ్మర సంఘం సమావేశం విజయవంతం

**● నూతన కమిటీకి ఏకగ్రీవంగా ఎంపిక**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూలై 20: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం ఆదివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం రాష్ట్ర స్థాయి సంఘ ఆదేశాల మేరకు, సంఘానికి పూర్వ కాలం నుండి సేవలందిస్తున్న దరిపల్లి ప్రవీణ్ కుమార్ సూచనలతో జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆలేరు మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్, కో కన్వీనర్ కొరుటూరు ఉపేందర్ హాజరై కార్యక్రమాన్ని నడిపించారు. ఈ సమావేశంలో సాయిగూడెం గ్రామశాఖ నూతన కమిటీలో గ్రామశాఖ అధ్యక్షునిగా గంగదారి పరమేష్,గ్రామ శాఖ ఉపాధ్యక్షునిగా గంగదారి సాయికిరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్, కో కన్వీనర్ కొరుటూరి ఉపేందర్ లు మాట్లాడుతూ మన కుమ్మరి సంఘం, మన సంప్రదాయాలకు నిలయంగా ఉండాలి,ఐక్యతతో ఉన్నపుడు అభివృద్ధి సాధ్యమే, యువతలో నేతృత్వ లక్షణాలను ప్రోత్సహించి,మన సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఇన్ని రోజులుగా ఎదురు చూస్తున్న కల నెరవేరింది. ఇది మన సమాజానికి కొత్త శకం ప్రారంభం అని సాయిగూడెం గ్రామశాఖ అందరికీ ఆదర్శంగా నిలవాలని భావోద్వేగంగా తెలిపారు.ఈ సందర్భంగా మిగతా సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ,చాలా రోజుల తర్వాత మన అందరి కల నెరవేరింది. ఇదే మంచి ప్రారంభం. మన కుల సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశం గ్రామంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సంఘం గ్రామ అభివృద్ధికి, కుల ఐక్యతకు,యువత భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగదారి సత్తయ్య,గంగదారి మహేందర్, గంగదారి పరమేష్ గంగదారి శ్రావణ్ కుమార్, గంగదారి మల్లేష్,గంగదారి శివప్రసాద్,గంగదారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బిసి బాలుర వసతి గృహం తనిఖీ





తొలి అక్షరం/నర్సింహులపేట, జులై 20: నర్సింహులపేటలోని బిసి బాలుర వసతి గృహాన్ని తాహసిల్దార్ జి. రమేష్ బాబు ఆకస్మికంగా ఆదివారం తనిఖీ చేశారు. వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. అలాగే బియ్యం బస్తాల్లో ఉన్న బియ్యాన్ని చూసి, బియ్యం స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేశారు. అలాగే నిల్వ ఉంచిన కూరగాయలను తాహసిల్దార్ పరిశీలించారు. బాలురతో మాట్లాడి హాస్టల్‌లో అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీరు, డ్రైనేజీ, పరిసరాల శుభ్రత వంటి వాటిపై అడిగి తెలుసుకున్నారు. వాడిపోయిన కూరగాయాలపై ఆరా తీశారు. తాజా కూరగాయలు మాత్రమే వాడాలని వార్డెన్‌కు సూచనలు ఇచ్చారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా..! లేదా..! అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా చదవాలని తాహసిల్దార్ జి. రమేష్ బాబు విద్యార్థులకు సూచించారు. తాహసిల్దార్ వెంట హాస్టల్ సిబ్బంది మల్లయ్య, అనిల్ తదితరులున్నారు.

# విశాఖలో ఐటీసీ గోడౌన్‌లో అగ్నిప్రమాదంపై కేసు నమోదు..

**● అగ్నిప్రమాదంపై పోలీసులకు గోడౌన్ యాజమాన్యం ఫిర్యాదు..**

తొలి అక్షరం/విశాఖపట్నం జులై 20:- విశాఖపట్నంలోని నగర శివార్లో గల ఐటీసీ గోడౌన్లో జరిగిన భారీ అగ్నిప్రమాదంపై కేసు నమోదైంది. సుమారు 75 కోట్ల రూపాయల ఆస్థి నష్టం జరిగినట్టు యాజమాన్యం ఆనందపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. వీటిలో దాదాపు రూ. 50 కోట్లు విలువైన సిగరెట్ ప్రొడక్ట్స్ వున్నాయి. మిగిలిన ఆహార ఉత్పత్తులుగా యాజమాన్యం పేర్కోంది. ఆనందపురం మండలం గండిగుండం దగ్గర లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో నాలుగేళ్ళ క్రితం గోడౌన్ ఏర్పాటైంది. పశ్చిమ బెంగాల్ కు చెందిన బాబీ ఘోష్ సహా మరికొంత మంది లీజుదారులు. శుక్రవారం రాత్రి 10గంటల సమయంలో సిబ్బంది వెళ్ళిపోయారు. కంప్లీట్ గా లాక్ చేసిన గోడౌన్ లో నుంచి పొగలు వస్తున్నట్టు సెక్యూరిటీ సిబ్బంది గుర్తించారు.అయితే, సిగరెట్స్, కాస్మోటిక్స్ ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల నుంచి వచ్చిన ఫైర్ ఇంజన్లు దాదాపు 8 గంటల పాటు శ్రమించిన తర్వాత కానీ మంటలు అదుపులోకి రాలేదు.. వేడి తీవ్రతకు ఐరన్ గడ్డర్లు కరిగిపోయి గోడౌన్ పైభాగం మొత్తం కూలిపోయింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటం. కోట్లాది రూపాయల ఆస్తి నష్టం కావడంతో డీఎస్పీ స్థాయి అధికారి విచారణ చేపట్టే అవకాశం ఉంది. వివిధ కోణాల్లో దర్యాప్తు కోసం పోలీసులు రెడీ అవుతున్నారు.

# గుడ్ మార్నింగ్, గుడ్ ఈవెనింగ్ కాదు

**● గుండెపై చేయి వేసి 'జై తెలంగాణ' అనండి!**

తొలి అక్షరం/హైదరాబాద్ జులై 20:- హైదరాబాద్ నగరంలోని బోరబండలో ఆషాఢ బోనాలు ఘనంగా సాగుతున్నాయి. మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ ఆధ్వర్యంలో వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి హాజరై.. అమ్మవారికి బోనం సమర్పించారు. అమ్మవారి దర్శనం అనంతరం విజయశాంతి మీడియాతో మాట్లాడారు. తెలంగాణను దోచుకోవడానికి మరలా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ నాశనం కోరుకుంటున్న వారికి వినాశనం తప్పదని హెచ్చరించారు.'తెలంగాణ వచ్చినప్పుడు రాష్ట్రం బంగారు బాతు. బంగారు బాతును విచ్ఛిన్నం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నం చేస్తున్నాయి. రాష్ట్రంలోకి వచ్చి మనల్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న వారిని ఎదురించాలి. రాష్ట్రంలోకి వస్తున్న శక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. తెలంగాణను దోచుకోవడానికి మరలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. తెలంగాణ నాశనం కోరుకుంటున్న వారికి వినాశనం తప్పదు. గుడ్ మార్నింగ్,

# రాజీనామా చేయ్యమంటే చేస్తా: ఎమ్మెల్యే రాజాసింగ్ షాకింగ్ కామెంట్స్!



తొలి అక్షరం/హైదరాబాద్ జులై 20:- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఎంఐఎంతో దోస్తీ ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి తాను అస్సలు వెళ్లను తెలపారు. తాను ఏ పార్టీలో చేరను అని స్పష్టం చేశారు. బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటాను అని, ఎమ్మెల్యే పదవికీ బీజేపీ రాజీనామా చేయ్యమంటే చేస్తాను అని చెప్పారు. గోషామహల్‌లో ఉప ఎన్నిక వస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని రాజాసింగ్ చెప్పుకొచ్చారు. లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారిని ఎమ్మెల్యే రాజాసింగ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరికపై క్లారిటీ ఇచ్చారు.సింహవాహిని మహంకాళి అమ్మవారిని ఎమ్మెల్యే రాజాసింగ్ దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. తెలుగు ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజాసింగ్ మీడియాతో మాట్లాడుతూ%ో% 'అమ్మవారి దర్శనం అనంతరం ఓ మంత్రితో మాట్లాడా. మోడల్ గోశాల కట్టడానికి నా సహకారం కావాలని కోరారు. ఏ పార్టీలో ఉన్నా అందరి లక్ష్యం ఒకటే, ప్రజలకు మంచి చేయడం. సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయాన్ని వైభవంగా కడతామని గత ప్రభుత్వాలు రాజకీయం చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా అమ్మవారి గుడిని వైభవంగా కట్టాలని కోరుతున్నా. తాగి ఆడే బోనాలని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బోనాల సంస్కృతి నాశనం చేయడానికి చాలా కాలంగా కుట్ర జరుగుతోంది' అని అన్నారు.అలానే తన పార్టీ మార్పుపై కూడా ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. 'నేను ఏ పార్టీలోకి వెళ్లను. బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటాను. ఎమ్మెల్యే పదవికీ నన్ను బీజేపీ రాజీనామా చేయ్యమంటే చేస్తాను. గోషామహల్ అంటే భారతీయ జనతా పార్టీ అడ్డా. గోషామహల్‌లో ఉప ఎన్నిక వస్తే నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఎవరు పోటీ చేసినా నాకు ఎలాంటి బాధ లేదు' అని రాజాసింగ్ స్పష్టం చేశారు. కొంతకాలంగా పార్టీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న రాజా సింగ్.. జూన్ 30న బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే

# సీఎం రేవంత్ రెడ్డి పగటికలలు కనడం మానుకోవాలి!

**● తెలంగాణ భవన్‌లో గండ్ర ప్రెస్ మీట్**

**● రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు**



తొలి అక్షరం/హైదరాబాద్ జులై 20:-పది సంవత్సరాలు సీఎంగా ఉంటానని చెప్పడానికి రేవంత్ రెడ్డి ఎవరు? అని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ పగటికలలు కనడం మానుకోవాలని సూచించారు. యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషిస్తుందని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. ఏ మీటింగ్ అయినా కేసీఆర్, కేటీఆర్ పేరు ఎత్తకుండా రేవంత్ రెడ్డి మాట్లాడరు అని విమర్శించారు. రాష్ట్రంలో వర్షపాతంపై రివ్యూ చేశారా? అని గండ్ర ప్రశ్నించారు.తెలంగాణ భవన్‌లో గండ్ర వెంకటరమణా రెడ్డి మీడియాతో మాట్లాడారు. ' రాష్ట్రంలో రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మతం ప్రేక్షకపాత్ర పోషిస్తుంది. భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లిలో ఎరువుల కోసం రైతులు రోడ్డు ఎక్కారు. రైతుల పక్షాన మేము రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ నేతలు రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేయడంలేదు. సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఏ మీటింగ్ అయినా కేసీఆర్, కేటీఆర్ పేరు ఎత్తకుండా సీఎం మాట్లాడరు. స్కూల్ పిల్లల మీటింగ్లో సైతం కేసీఆర్ పేరు ఎత్తకుండా రేవంత్ రెడ్డి మాట్లాడరు. రేవంత్ రెడ్డికి పరిపాలనపై అనుభవం లేదు. పది సంవత్సరాలు సీఎంగా ఉంటానని చెప్పడానికి రేవంత్ ఎవరు అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అంటున్నారు. రేవంత్ రెడ్డి పగటికలలు కనడం మానుకోవాలి. రాష్ట్రంలో వర్షపాతంపై అసలు రివ్యూ చేశారా?' అని గండ్ర ప్రశ్నించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి..

తొలి అక్షరం/హైదరాబాద్ జులై 20:- సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. పాతబస్తీ కుర్రోడిగా మొదలైన రాహుల్ ప్రస్థానం 'ఆర్.ఆర్.ఆర్' సినిమాలో నాటు నాటు పాట ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అస్కార్ దాకా వెళ్లింది. సొంత కృషితో ఎదిగిన అతడు తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని ముఖ్యమంత్రి ప్రకటించారు.గత ఎన్నికలకు ముందు జరిగిన ఓ కార్యక్రమంలో కూడా అప్పటి పీసీసీ అధ్యక్షుడి హెూదాలో రాహుల్ సిప్లిగంజ్‌కు పది లక్షల ఆర్థిక సాయం ప్రకటిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కోటి రూపాయల నగదు పురస్కారం ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఇక ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా ప్రత్యేకంగా రాహుల్ సిప్లిగంజ్‌ను ప్రస్తావిస్తూ, త్వరలోనే ప్రభుత్వ ప్రకటన ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ మేరకు ఇవాళ పాతబస్తీ బోనాల పండుగ సందర్భంగా రాహుల్ కు నజరానా ప్రకటించారు. మొత్తానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి.



# రామచంద్రపురంలో ఘనంగా ఆషాఢ మాసం బోనాలు

**- ఉత్సవంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్**





తొలి అక్షరం/సంగారెడ్డి , జూలై 20 : ఆషాఢ మాస బోనాలను పురస్కరించుకుని రామచంద్రపురం ప్రాంతంలో బోనాల ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక మహిళలు, భక్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక అతిథిగా హాజరై, శ్రీ పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇతర దేవాలయాలను కూడా సందర్శించి అమ్మవార్లకు హారతులు సమర్పించారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,ఈ బోనాల పండుగ మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతిబింబమని. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా, శాంతియుతంగా, సమృద్ధిగా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

# వివిధ బోనాల పండుగ కార్యక్రమాలకు హాజరైన ఆశీర్వాదాలు తీసుకున్న మఠం





తొలి అక్షరం/సంగారెడ్డి , జూలై 20 : సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం వట్పల్లీ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమం లో స్థానిక నాయకులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆ అమ్మవారి ఆశీస్సులు అందు కున్న మఠం బిక్షపతి ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, శివాజీ, మారుతి,శ్రీనివాస్ గౌడ్,చంద్రప్ప, బుద్ధి రెడ్డి,ఎల్లగౌడ్, గ్రామస్థులు, పాల్గోన్నారు. ఆందోల్ మున్సిపల్ పరిధిలో. ఆదివారం ఆందోల్ జోగిపేట మున్సిపాలిటి మల్లన్న కాలనీలో జిన్నా విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్న మఠం బిక్షపతి.ఈ కార్యక్రమంలో జిన్నా విజయ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మల్లికార్జున్ సెట్, ఉల్వాల వెంకటేశం, లక్మణ్ , మహేష్ యాదవ్, నర్సింలు, నాగరాజ్, శ్రీనివాస్, మారుతి, ప్రభాకర్, ప్రజలు,తదితరులు పాల్గోన్నారు

# లక్ష్మీ సాయి మిడోస్‌లో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

**- దర్శించుకున్న కాట శ్రీనివాస్ గౌడ్**



తొలి అక్షరం/సంగారెడ్డి , జూలై 20 : ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ సాయి మిడోస్ కాలనీలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి హారతులు అందించి, ప్రజల సంక్షేమం, శాంతి, సమృద్ధి కోసం అమ్మవారిని ప్రార్థించారు.



